# ప్రజా ఆశీర్వాద సభకు జనహోరు

- కేరింతలతో స్వాగతం పలికిన కొల్లాపూర్ ప్రాంతవాసులు
- అరగంటకు పైగా తెలంగాణ సాధన, అభివృద్ధిపై సీఎం వివరణ



కొల్లాపూర్ ప్రజా ఆశీర్వాద సభకు ట్రాక్టర్లతో తరలి వస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



కొల్లాపూర్ ప్రజా ఆశీర్వాద సభకు తరలివస్తున్న మహిళలు

వీపనగండ్ల, నవంబర్ 19: కొల్లాపూర్ పట్టణంలోని ఎల్లూరు రోడ్డులో ఆర్టీసీ బస్ డిపో పక్కన (అయ్యప్ప ఆలయం) ఏడు ఎకరాల విస్తీర్ణంలో చేపట్టిన ప్రజా ఆశీర్వాద సభకు మధ్యాహ్నం 2గంటల 45 నిమిషాలకు హెలికాప్టర్ ద్వారా చేరుకున్న సీఎం కేసీఆర్‌కు కొల్లాపూర్ బీఆర్ఎస్ శ్రేణులు కేరింతలతో స్వాగతం పలికారు. సభకు హాజరైన స్థానిక ప్రజాప్రతినిధులతో స్థానిక సమస్యలపై ముచ్చటించారు. అనంతరం మధ్యాహ్నం 3గంటల నుంచి అర్ధ గంటకు పైగా తెలంగాణ రాష్ట్ర సాధన, రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి, మరోసారి సీఎంగా ఆశీర్వదిస్తే చేపట్టవలసిన అభివృద్ధి, ఎన్నికల మ్యానిఫెస్టో అంశాలను వివరించారు. అంతకు ముందు కొల్లాపూర్ నియోజకవర్గంలోని ఏడు మండలాలు పాన్‌గల్, వీపనగండ్ల, చిన్నంబావి, పెంటవెల్లి, కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, కోడేరు మండలాలకు సంబంధించిన ఆయా గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ శ్రేణులు బస్సు, ట్రాక్టర్, జీప్, కారు, బైకులతో డోలు డప్పులతో గులాబీ జెండాలతో తరలివచ్చారు. మధ్యాహ్నం భోజన సమయం మించినప్పటికీ సీఎం కేసీఆర్ సీఎం కేసీఆర్ ఉపన్యాసం చివరి వరకు సభకు హాజరయ్యారు.

***ఆయా గ్రామాల నుంచి ..***

కొల్లాపూర్ పట్టణంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు మండలం బీఆర్ఎస్ శ్రేణులు స్వచ్ఛందంగా వివిధ వాహనాలలో అధిక సంఖ్యలో తరలివెళ్లారు. సీఎం కేసీఆర్ హాజరుకావడంతో చిన్న పెద్ద అనే తేడా లేకుండ అనేక వర్గాలకు చెందిన బీఆర్ఎస్ శ్రేణులు బస్సు, కారు ట్రాక్టర్ బైక్ వంటి వాహనాలలో డోలు డప్పులు కొడుతూ అధిక సంఖ్యలో తరలివెళ్లారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, ఎంపీపీ కమలేశ్వర్ రావు, జెడ్పీటీసీ మాధురి, రైతు బంధు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు ముంత మల్లయ్య యాదవ్, సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచు బాలస్వామి, బీఆర్ఎస్ శ్రేణులు కరుణాకర్ రెడ్డి, సర్ధార్, వేణుమాధవ్ రెడ్డి, కురుమయ్య, శివ, రజాక్ తదితరులు పాల్గొన్నారు.



కొల్లాపూర్ ప్రజా ఆశీర్వాద సభలో ఎండను సైతం లెక్క చేయకుండా సీఎం ప్రసంగాన్ని వింటున్న మహిళలు



వీపనగండ్ల మండలం నుంచి ప్రజా ఆశీర్వాద సభకు బయలు దేరుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

***కోడేరు నుంచి..***

కోడేరు, నవంబర్ 19: కొల్లాపూర్ పట్టణంలో ఆదివారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు కోడేరు మండలంలోని వివిధ గ్రామాల నుంచి గులాబీ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూరెడ్డి రఘువరన్ రెడ్డి తాలూకా నాయకులు సేగిరెడ్డి పవన్ కుమార్ రెడ్డి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సూర్య రాజశేఖర్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి రాజవర్ధన్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్లు చిన్నారెడ్డి వద్ది కృష్ణారెడ్డి రుక్మారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్ నాయక్, సర్పంచులు ఎంపీటీసీలు వివిధ స్థాయిలో ఉన్న ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తరలివెళ్లారు.

## సభకు భారీగా తరలిన గులాబీ శ్రేణులు



కొల్లాపూర్ సభకు తరలివెళ్తున్న కార్యకర్తలు

పెద్దకొత్తపల్లి, నవంబర్ 19: మండల పరిధిలోని పెద్దకార్పాముల చిన్న కొత్తపల్లి, మరికల్, ముష్టిపల్లి, పెద్దకొత్తపల్లి, వెన్నచర్ల, సాతాపూర్ కల్వకోల్, జొన్నలబొగుడ తదితర గ్రామాల నుంచి భారీగా ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు గులాబీ శ్రేణులు తరలివెళ్లారు. కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధిని చూసి గ్రామాల్లో కార్యకర్తలు భారీగా కొల్లాపూర్‌కు తరలివెళ్లారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓట్లు వేసేందుకు ఓటర్లు సిద్ధంగా ఉండడంతో గ్రామాల్లో బీ ఆర్ఎస్ నాయకులు ఉధృతంగా ప్రచారాలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గణేశ్‌రావు, సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ సాయిప్రసాద్‌రావు, రవినాయక్, సుజీవన్‌రావ్, సింగిల్ విండో చైర్మన్ రాజాగౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వెళ్లారు.

## పెద్ద ఎత్తున వాహనాలతో ర్యాలీగా ..



కేతేపల్లి నుంచి బైక్‌లతో ర్యాలీగా వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

పాన్‌గల్, నవంబర్ 19: కొల్లాపూర్‌లో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాదసభకు మండల కేంద్రంతోపాటు కేతేపల్లి, అన్నారం, రేమద్దుల బుసిరెడ్డిపల్లి తదితర గ్రామాల నుంచి ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, రైతు బంధు మండల కోఆర్డినేటర్ వెంకటయ్య నాయుడు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ విజయంతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని, ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి బీరం హర్షవర్ధన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సీఎం కేసీఆర్ ఎన్నికల్లో ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోను ఇంటింటా వివరించడంతోపాటు సంక్షేమ పథకాల తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీపీ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక



గులాబీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీపీ సోమేశ్వరమ్మ

చిన్నంబావి, నవంబర్ 19: మండలంలోని పెద్దదగడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ఎంపీపీ సోమేశ్వరమ్మ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ముందుగా ఆమె పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీతోనే రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగుతుందని , ప్రతిపక్షాలు అధికారం కోసం ఎన్నో మాయమాటలు చెప్పి ప్రజల్లోకి వస్తున్నారని వారి మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్‌రెడ్డిని బారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీలోకి చేరామని ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్‌రెడ్డి గెలుపుకై శక్తివంచన లేకుండా పని చేస్తామని అన్నారు. పార్టీలో చేరిన వారిలో పోతుగంటి పరమేశ్, కేశపాక రాజు, కురుమూర్తి, ధనకుమార్, ఉపేందర్, కంచి విజయ్, శివ, మహేష్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చిన్నారెడ్డి, మైచందర్ , ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్ర నుంచి జాతరకు ప్రత్యేక బస్సులు

దేవరకద్ర, నవంబర్ 19 : కురుమూర్తి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని దేవరకద్ర బస్టాండ్ నుంచి కురుమూర్తి జాతర వరకు ప్రత్యేక బస్సులు నడుస్తున్నట్లు ఆర్టీసీ ఆర్ఎం శ్రీదేవి ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవరకద్ర బస్టాండ్ నుంచి రెండు రోజులపాటు 30ప్రత్యేక బస్సులను నడుపుతున్నామన్నారు. దేవరకద్ర బస్టాండ్ నుంచి బస్సులు జాతర ప్రాంగణం వరకు నడుస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో డీఎం సుజాత, కంట్రోల్ సత్యనారాయణ పాల్గొన్నారు.



దేవరకద్ర నుంచి జాతరకు వెళ్తున్న భక్తులు

## చాక్‌పీస్‌పైవరల్డ్ కప్

కల్వకుర్తి రూరల్, నవంబర్ 19 : కల్వకుర్తి పట్టణం గాంధీనగర్ కు చెందిన స్వర్ణకారుడు శేఖరాచారి యశ్వంత్‌కుమార్ వరల్డ్ కప్ ఇండియా జట్టు గెలవాలని ఆకాంక్షిస్తూ చాక్‌పీస్ పైన వరల్డ్ కప్‌ని తీర్చిదిద్దాడు. దాదాపు రెండు గంటలు శ్రమించి తాను చాక్‌పీస్‌పైన కప్‌ని తీర్చిదిద్దినట్లు యశ్వంత్ పేర్కొన్నాడు. అతన్ని పలువురు అభినందించారు.

